ఆనందభైరవి రాగము 20 -వ మేళకర్త జన్యము ఆదితాళము

ప. ఓ జగదంబ నన్ను నీవు జవమున బ్రోవు ॥ఓ

అ. ఈ జగతి గతియై జనులకు మతి
తేజమున రాజవినుతయౌ
రాజముఖి సరోజనయన సుగుణ
రాజిరాజిత కామాక్షి ॥ఓ

స్వరసాహిత్యము - వర సితగిరినిలయుని ప్రియప్రణయిని
పరాశక్తి మనవిని వినుమా
మరియాద లెఱుగని దుష్టభుల
కోరి వినుతింపను వరంబొసగి ॥ఓ

చ. కన్నతల్లి నాదుచెంత యింత
కన్నడ సలుపగ తగునా
నిన్ను నే నమ్మియున్నవాడగద
నన్నొకని బ్రోచుట కరుదా
అన్ని భువనంబుల గాచేవు ప్ర
సన్నమూర్తి అన్నపూర్ణ వరదా
విన్నపంబు విన్నవింతు సన్నిధి వి
పన్న భయవిమోచన ధౌరేయ ॥ఓ

చ॥ జాలమేల శైలబాల తాళ
జాలను జనని నిన్ను వినా
పాలనార్థముగ వేరెదైవముల
లోలమతినై నమ్మితినా
నీలనుత శీలము నే నెచ్చటనై నా
గానగానలోలహృదయా
నీలకంఠరాణి నిన్ను నమ్మితిని
నిజంబుగ బలికేది దయచేసి ॥ఓ

చ॥ చంచలాత్ముడేనేమి పూర్వ
సంచితముల సలిపితినో
కంచికామాక్షి నేడు నిన్ను పాడ
గాంచితిని శరణు శరణు నీ
వించుక దక్శంచల గతి నా దెస

నుంచనమ్మ శ్యామకృష్ణ వినుతా
మంచి కీర్తి మించినట్టి దేవివి మ
ది౦చి మ దపరాధముల సహించి ॥ఓ